# ఆకాశవాణి, ప్రాంతీయ వార్తా విభాగం

# విశాఖపట్నం కేంద్రం

# ప్రాంతీయ వార్తలు

తేదీ: 18-09-2025 సమయం : సాయంకాలం 6 గం. 10ని.లు

## ముఖ్యాంశాలు

- భావితరం జీఎస్టీ సంస్కరణలతో అన్ని వర్గాలకూ లబ్ది చేకూరుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.
- రాష్ట్ర శాసనసభ వర్షాకాల సమావేశాలు 10 రోజుల పాటు జరగనున్నాయి.
- పరిశ్రమలు స్థాపించి ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతోనే భూ సేకరణ చేస్తున్నామని మంత్రి అనగాని సత్యప్రసాద్ వివరించారు.
- భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులు వచ్చే సంవత్సరం మే నాటికి పూర్తవుతాయని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చెప్పారు.

==========================

భావితరం వస్తు సేవల పన్ను (జీఎస్టీ) సంస్కరణల పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. జీఎస్టీ సంస్కరణలను స్వాగతిస్తూ.. తొలిసారిగా రాష్ట్ర శాసన సభలో ఈరోజు తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. 140 కోట్ల మంది ప్రజలకు ప్రయోజనం కలిగేలా జీఎస్టీలో రెండు స్లాబులతో పన్నుల వ్యవస్థను మరింత సరళీకృతం చేశారని చెప్పారు. భావితరం జీఎస్టీ అమలు దేశంలో ఓ గేమ్ ఛేంజర్ అని అభివర్ణించారు. 99 శాతం మేర వస్తువులన్నీ 5 శాతం పన్నుల శ్లాబ్ పరిధిలోకే వచ్చాయని, దీని ద్వారా పేద, మధ్యతరగతి వారితో సహా అన్ని వర్గాల వారికీ లబ్ది చేకూరుతుందని ముఖ్యమంత్రి పేర్కొంటూ…

(వాయిస్ 36 సెకన్లు)

==========================

అమరావతిలోని రాష్ట్ర అసెంబ్లీ ఆవరణలో బీఏసీ సమావేశం ఈరోజు జరిగింది. శాసన సభాపతి చింతకాయల అయ్యన్న పాత్రుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. నేటి నుండి పది రోజుల పాటు ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సభ జరపాలని నిర్ణయించారు. అలాగే.. ఈ నెల 20,

21, 28వ తేదీల్లో అసెంబ్లీ సమావేశాలకు శెలవు ప్రకటించారు. సభలో చర్చించేందుకు తెలుగుదేశం పార్టీ 18 అంశాలను, భారతీయ జనతా పార్టీ 9 అంశాలను ప్రతిపాదించాయి. ప్రశ్నోత్తరాలతో పాటు శూన్యగంటలోనూ మంత్రులు ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమావేశంలో సూచించారు.

========================

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులు వచ్చే సంవత్సరం మే నెల నాటికి పూర్తి చేస్తామని పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. శ్రీకాకుళంలో ఈరోజు ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ.. విమానాశ్రయం నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల పరిధిలో మినీ టౌన్‌షిప్స్ రానున్నాయని చెప్పారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ చొరవతో ఒడిసాలో భువనేశ్వర్ సమీపంలోని హంగీ నుండి విశాఖపట్నం వరకు 6 వరుసల రహదారి మంజూరు అయిందని, తీర ప్రాంతంలో పండించే పంటలు.. మత్స్య సంపదను మార్కెట్ చేయటానికి దీని ద్వారా వీలు కలుగుతుందన్నారు. ఈ ఆరు వరుసల రహదారి పనులకు సంబంధించి డి పి ఆర్ సిద్ధం చేశారని.. దీనికి సంబంధించిన కార్యాలయం కూడా విశాఖపట్నంలోనే ప్రారంభించారని రామ్మోహన్ నాయుడు తెలియజేశారు.

========================

దేశంలో గత 11 సంవత్సరాలుగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అనేక రంగాలలో విశేష అభివృద్ధిని సాధిస్తోంది. ముఖ్యంగా సుపరిపాలనకు పెద్దపీట వేస్తూ చేపడుతున్న వివిధ కార్యక్రమాలు దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నాయి. “సేవా పర్వ్" పేరుతో ఆకాశవాణి విశాఖపట్నం ప్రాంతీయ వార్తా విభాగం ప్రత్యేక కథనాలను అందిస్తోంది. ఇందులో భాగంగా యావత్ ప్రపంచాన్ని కలవరపెడుతున్న వాతావరణ మార్పులను తగ్గించేందుకు భారత ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ఒక ప్రత్యేక కథనాన్ని ఇపుడు విందాం !!

(వాయిస్ 95 సెకన్లు)

========================

పారిశ్రామిక హబ్ ను ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో నెల్లూరు జిల్లాలోని కరేడు ప్రాంత రైతుల నుండి భూములను సేకరిస్తున్నామని రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. శాసన మండలిలో ఈరోజు సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ.. భూసేకరణ కారణంగా ఉపాధి కోల్పోయే కుటుంబాలకు ఉపాధిని కల్పించే బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. పారిశ్రామిక హబ్ ఏర్పాటుతో వచ్చే ఉద్యోగావకాశాల్లో స్థానికులకే తొలి ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు.

========================

స్వామి వివేకానంద ఇచ్చిన స్ఫూర్తిదాయకమైన సందేశం ఆధారంగా తెరకెక్కిన “ఛలో జీతే హై” సినిమా దేశ వ్యాప్తంగా పునః ప్రదర్శన అవుతోంది. 500కి పైగా సినిమా థియేటర్లతో పాటూ అనేక పాఠశాలల్లో కూడా దీనిని ప్రదర్శిస్తున్నారు. అందులో భాగంగా ఈరోజు విశాఖపట్నంలోని స్థానిక థియేటర్ లో “ఛలో జీతే హై” సినిమాను చూసిన నవీన్ అనే విద్యార్థి తన అనుభూతిని ఆకాశవాణితో ఈ విధంగా పంచుకున్నారు.

(వాయిస్ 30 సెకన్లు)

========================
========================